బుధవారం
26 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 118

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్
హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231




# ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ

- మేలో తల్లికి వందనం అమలు
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి
- 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి
- ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి
- విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఇర్దేశం

**అమరావతి,అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. నోటిఫికేషన్ అనంతరం వెనువెంటనే భర్తీ ప్రక్రియ చేపట్టి.. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో వైసీపీ పాలనకు విసిగెత్తిన ప్రజలు మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన

వివరాలు 2లో




## జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

## పెట్రో ధరలపై పన్ను తగ్గింపు ఏమయ్యింది

- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన షర్మిల



**విజయవాడ,అక్షరవిజేత :** ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. పక్కనున్న రాష్ట్రాల్లో కంటే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కూటమిని గెలిపిస్తే ఇంధనంపై పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈరోజు పెట్రోల్ ధర రూ. 109.60 పైసలు, డీజిల్ ధర రూ 97.47 పైసలుగా ఉందన్నారు. పక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో లీటరు పెట్రోల్ ధర రూ.100.86 పైసలు, డీజిల్ ధర రూ.92.39పైసలని తెలిపారు. అంటే తమిళనాడుతో పోల్చితే మన దగ్గర పెట్రోల్ మీద 9 రూపాయలు, డీజిల్ మీద 5 రూపాయలు ఎక్కువ ఉందన్నారు. అలాగే కర్ణాటకలో లీటరు పెట్రోల్ ధర రూ.102.90 పైసలు, డీజిల్ ధర రూ.88.99పైసలు ఉందని.. కర్ణాటకతో పోల్చితే ఏపీలో పెట్రోల్ మీద లీటరుకు 7 రూపాయలు, డీజిల్ మీద 9 రూపాయలు ఎక్కువగా

వివరాలు 2లో



## జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం

- మిర్చి కోల్డ్ స్టోరేజీలో చేలరేగిన మంటలు

**అమరావతి,అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి గిడ్డంగి మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. దీంతో మిర్చి

వివరాలు 2లో

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ వెల్లడి



**న్యూఢిల్లీ,అక్షరవిజేత :** కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో

వివరాలు 2లో

## ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం



## సిస్కోతో ఒప్పందం చేసుకున్న మంత్రి లోకేశ్



**అమరావతి,అక్షరవిజేత :** ఐటీ , అడ్వాన్స్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం సిస్కోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో- ఏపీఎస్ఎస్ డీసీ ఎంవోయు జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రా నిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంవోయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తోంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యా లను పెంపొందించనుంది.

వివరాలు 2లో

## గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాజధాని నిర్మాణంలో ఆలస్యం

- ఇంతవరకు రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ
- అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ



**అమరావతి,అక్షరవిజేత :** రాష్ట్ర విభజన జరిగి సుమారు తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంకా ఏపీకి రాజధాని లేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజధాని నిర్మాణం మరింత ఆలస్యమైందని మంత్రి నారాయణ అన్నారు. ఏపీ రాజధాని అమరావతిలో నారాయణ మంగళ వారం పర్య టించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలి ంచారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. గత టీడీపీ హయాంలో రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని, అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనా లు దాదాపు పూర్తయ్యాయని

వివరాలు 2లో



## లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

- ఏదో రకంగా జగన్‌ను అరెస్ట్ చేసే కుట్ర
- ఎంపి శ్రీకృష్ణదేవరాయలుపై మండిపడ్డ పేర్నినాని

**అమరావతి,అక్షరవిజేత :** ఏపీలో లేని లిక్కర్ స్కాం పేరు చెప్పి కూటమి ప్రభుత్వం ఏదో ఒక రకంగా తప్పుడు ఆరోపణలతో మాజీ సీఎం వైఎస్ జగన్ ను అరెస్ట్ చేయాలని చూస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్

వివరాలు 2లో

## వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు



**హైదరాబాద్,అక్షరవిజేత :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదా రుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు

వివరాలు 2లో

## ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

**అమరావతి,మార్చి 25(ఆంధ్రపక్షం):** ఏపీలో ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ ఎపి మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు అంటే 31 ఏప్రిల్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకు పోయిన కోట్లాది రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం వడ్డీ రాయితీ నిర్ణయం తీసుకున్నట్టు- ప్రభుత్వం వెల్లడించింది.

## జగ్గయ్యపేటలో భారీ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నిల్వలు దగ్ధమవుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గోడౌన్‌లో సుమారు రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం. కాగా, గోదామ్‌లో మొత్తం 40 వేల మిర్చి బస్తాలు ఉన్నాయని సమాచారం. అన్నీ కాలిబూడిదయ్యాయి. పొగ, మిర్చి ఘాటుతో పరిసర గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తుమ్ములు, దగ్గుతో గ్రామస్తులు అవస్తలు పడుతున్నారు.

## లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎక్సైజ్ శాఖలో ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి గతంలో తనను బెదిరిస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తులకు విన్నవించారని.. ఇప్పుడు ఆయనను బెదిరించి తప్పుడు స్టేటెమెంట్ లు తీసుకున్నారన్నారు. అమాయకుల పేర్లు చెప్పి ఏదో ఒక రకంగా జగన్ ను ముద్దయిని చేయాలని చూస్తున్నారన్నారు.. ఏదో ఒక రకంగా జగన్ ను అరెస్ట్ చేయాలనే ఉద్దేశ్యమే వారిలో కనిపిస్తోందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. టీడీపీ గూటికి చేరి చిలక పలుకులు పలుకుతున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మీ పేరు లేకపోయినా.. ఎవరి పేరు మీద మీరు పెట్టుబడులు పెట్టారో మీ అంతరాత్మను తెలుసన్నారు.. తప్పుడు వాంగ్మూలాలతో కౌరవ సభలో మాట్లాడినంత మాత్రాన జంకేది లేదన్నారు. చిలక పలుకులు పలుకుతున్న కృష్ణదేవరాయలు స్కిల్ స్కాంలో చంద్రబాబుకి ఇచ్చిన ఈడీ, ఐటీ నోటీ-సులపై కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏపీలో లిక్కర్ వ్యాపారం జరిగినప్పుడు ఏం తప్పులు జరిగాయని మీరు అనుకుంటున్నారు.. ఆ సమయంలో మీరు వైసీపీలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు.. గతంలో డిస్టలరీలకు చెల్లించిన రేటెంత.. ఇప్పుడు చెల్లిస్తున్న రేటెంత..అంటూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై పేర్నినాని ప్రశ్నల వర్షం కురిపించారు .. ఇవాళ మద్యం షాపులను వచ్చిన వారి దగ్గర నుంచి బెదిరించి లోబరచుకున్నారని ఆరోపించిన ఆయన.. ఎమ్మెల్యే నుంచి సీఎం వరకు దండుకుంటు-న్నారు.. ఆఖరికి గీత కార్మికులకు ఇచ్చిన షాపులు కూడా బలవంతంగా లాక్కుంటు-న్నారని విమర్శించా రు.. మీ సీఎం చంద్రబాబుకు ఇచ్చిన ఐటీ నోటీసులపై కూడా మాట్లాడాలి.. ఈడీ నోటీసు సగంలో ఎందుకు పక్కనపెట్టారో చెప్పాలి.. చంద్రబాబు పీఏ శ్రీనివాస్ లీలలు కూడా అడగండి.. స్కిల్ స్కాం స్టార్ట్ అవగానే ఆయన ఏమై పోయారు.. అప్పుడు ఎక్కడికి వెళ్ళారు.. ఎప్పుడు వచ్చారు.. ఏం చేస్తున్నారు.. ఇవన్నీ అడగాలని మాజీ మంత్రి పేర్నినాని సూచించారు.

## వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ-1 వల్లభనేని వంశీ మోహన్, ఏ-4 గంటా వీర్రాజు, ఏ-7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ-8 నిమ్మల లక్ష్మీపతి, ఏ-10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా సింగిల్ బ్యారేక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారేక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి

## ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలందరికీ అందాలని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభించి, రూ.15 వేల చొప్పున కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు 10 సూత్రాల ఆధారంగా పని చేయాలని, రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందేనని అధికారులకు సూచించారు. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలని అన్నారు. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలని, అందుకు వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా ఇప్పటికే కూటమి సర్కార్ డీఎస్సీ సిలబస్ విడుదల చేయగా.. వచ్చే నెలలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేయనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఎలాంటి చిక్కులు, అడ్డంకులు ఉండకుండా జారీ చేసేందుకు, భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 16,371 టీచర్ పోస్టుల్లో.. 6,371 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు, 7,725 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 1,781 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ పోస్టులు, 286 పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు, 52 ప్రిన్సిపల్ పోస్టులు, 132 పీఈటీ టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు.

## జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

**● లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం**




**న్యూఢిల్లీ,మార్చి 25:**'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు- చేశారు. కమిటీ-కాలపరిమితి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతో ఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీ లో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు-కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

**● తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం**



**హైదరాబాద్,మార్చి 25:** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్ఠంగా అదిలాబాద్ లో 38.3 కనిష్ఠంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

## పెట్రో ధరలపై పన్ను తగ్గింపు ఏమయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఇంతే కాకుండా పక్కనున్న తెలంగాణలో లీటరు పెట్రోల్ ధర. రూ 107.46పైసలు, డీజిల్ ధర రూ. 95.70పైసలుగా ఉందని అన్నారు. అంటే తెలంగాణతో పోల్చినా ఏపీలో లీటరు మీద 3 రూపాయలు అదనంగా ఉందని చెప్పుకొచ్చారు. పన్నులు ఘనం.. అభివృద్ధి శూన్యం ఇది రాష్ట్ర పరిస్థితి అంటూ విమర్శలు గుప్పించారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీ-డీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారపక్షంలో మరో మాట అని ఫైర్ అయ్యారు. గత 10 ఏళ్లుగా రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్పా మరొకటి కాదన్నారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు- విధించార న్నారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి.. రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ-చేశారని ఆరోపించారు. బాబు మొదటి 5 ఏళ్ల పాలనలో సుమారు రూ.20వేల కోట్ల మేర అదనపు పన్నులు వసూళ్లు చేస్తే.. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ బాదుడే బాదుడు అంటూ ఎద్దేవా చేశారు. తీరా అధికారం ఇస్తే ఆయనే బాదుడుకి బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీస్కోతో ఒప్పందం చేసుకున్న మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ అంత టా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రా మ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందిం చాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తుంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్ధతునిచ్చే ఫైండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ద ఫీచర్ (ఎఫ్‌వైఐఎఫ్) వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాజధాని నిర్మాణంలో ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కానీ గత ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయ న్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్ల తో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించా మన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొద ట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు. ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు. మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని.. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

విజేత
బుధవారం 26 మార్చి 2025
హైదరాబాద్



## గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన వాహనం..

**ప్రమాదంలో 11 గొర్రెలు మృత్యువాత**





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై పొంగురు కండ్రిక పరిధిలో గల అచ్చమాంబ గుడి సమీపంలో సోమవారం నాడు రాత్రి సమయంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో అశోక్ లైలాండ్ వాహనం గొర్రెల మంద పైకి ఒక్కసారిగా దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో 11 గొర్రెలు మృత్యు వాత పడగా గొర్రెలను తోలుకొని వెళ్లే వారు ఇద్దరు గాయాల పాలయ్యారు. గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మృత్యువాత పడ్డ 11 గొర్రెల యొక్క విలువ సుమారు రెండు లక్షల మేర ఉండొచ్చని గొర్రెల కాపరులు తెలిపారు.

## నేటి తరానికి కృష్ణ భారతి ఆదర్శం

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** గాంధేయవాది,"ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు కృష్ణ భారతి నేటి తరానికి ఆదర్శమని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జైలులోనే పుట్టి పది నెలలు జీవితం అనుభవించిన పసిబిడ్డగా ఆమె స్వతంత్ర భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. యావదాస్తిని స్వతంత్ర ఉద్యమం కోసం ధారధక్తం చేసిన త్యాగశీలి కృష్ణ భారతి అని అన్నారు. ఆమె తాడేపల్లిగూడెం వ్యక్తి కావడం ఎంతో గర్వకారణం అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో కృష్ణ భారతి ధీరత్వాన్ని తెలుసుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆమె పాదాలకు నమస్కరించడం హామీలేని ఔన్నత్యానికి నిదర్శనం అన్నారు. శాంతిచేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

## నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పితాళ్ళ మస్తాన్ రావు కుటుంబ సభ్యులు





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** మంగళగిరిలోని పి ఈ పి ఎల్ అధినేత,ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగు దేశం పార్టీ నేత పితాళ్ళ మస్తాన్ రావు కుటుంబ సభ్యులతో కలిసి ఐటీ విద్యా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కుటుంబ యోగక్షేమాలను నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారని మస్తాన్ రావు తెలిపారు. పి ఈ పి ఎల్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో కటారి శ్రీను, తోట శ్యాము,తదితరులు పాల్గొన్నారు. పితాళ్ళ మస్తాన్ రావు వ్యాపారవేత్తగా రాణిస్తూనే,ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు.

## యువనేతను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయగిరి వైసిపి నేతలు..






**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి జన్మదినం సందర్భంగా బెంగళూరులోని మేకపాటి నివాసం సందడిగా మారింది ఉదయగిరి నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లాలో ఉన్న మేకపాటి అభిమానుల సైతం కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే నియోజకవర్గ కార్యకర్తలకు అండదండగా ఉన్నారని భవిష్యత్తులో ఆయన నాయకత్వం కచ్చితంగా ఉదయగిరి కి అవసరమని నాయకులు అన్నారు. మేకపాటి వారసుడుగా రాజకీయాల్లో ఉన్నత స్థితికి చేరుకుంటారని అభిమానులు కార్యకర్తలు నాయకులు ఆశాభావం వ్యక్తంచేశారు..

## అత్యున్నత పురస్కారం సాధించిన సౌజన్య



**అక్షరవిజేత., లింగపాలెం:-** మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన కందుల కేశవరావు కుమార్తె కందుల సౌజన్య 2021 -2023 విద్యా సంవత్సరంలో ఎంబీఏ కోర్సును పూర్తి చేసి, అత్యున్నత గ్రేడ్ పాయింట్స్ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారు అత్యున్నత ప్రోత్సాహ పురస్కారమైన గోల్డ్ మెడల్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## అంబరాన్నంటిన యువనేత జన్మదిన వేడుకలు..










**అక్షర విజేత ఉదయగిరి:** యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. 8 మండలాల్లో నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా యువకులు మేం అభినవ్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతాం అని నినదించారు.. భవిష్యత్తు మనదే ... ఉదయగిరి మనదే అంటూ ప్రతినభూనీ కూటమి ప్రభుత్వ మోసపూరిత హామీల అమలుపై అలుపెరుగని పోరాటం చేస్తాం అని దానికి అభినవ్ రెడ్డి కార్య కర్తల కోసం దేనికైనా సిద్ధం అంటూ ముందుకు వచ్చిన యువనేతకు భగవంతుడు నిండు నూరేళ్ళు చల్లగా చూడాలని ఆకాంక్షించారు..

## కోకో పంటకు మద్దతు ధర ప్రకటించాలి



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కోకో పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కోకో గింజలను కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతులు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భోళ్ళు వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు కోరారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు తాడేపల్లిగూడెం మండలంలోని పలు గ్రామాలు నుండి కోకో రైతులు బోళ్ళవెంకట సుబ్బారావు నాయకత్వంలో తాడేపల్లిగూడెం తహసిల్దార్ సునీల్ కుమార్ కు మెమోరాండం అందజేశారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయంలో కూడా కోకో రైతుల సమస్యలపై మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఆర్డిఓ కార్యాలయం ముందు కోకో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు బోళ్ళు వెంకట సుబ్బారావు ,చింతకాయల బాబురావు మాట్లాడుతూ కోకో గింజలు ధర రోజు రోజుకి పడిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతు న్నారని, గత సీజన్లో కిలో అంతర్జాతీయ మార్కెట్ రేటు ప్రకారం 1000 నుండి 1100 రూపాయలు వరకు కంపెనీలు కొనుగోలు చేశాయని,ఈ సీజన్లో సగం పైగా ధరకు కంపెనీలు అడుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ధరకు అనుగుణంగా కోకో పంటకు మద్దతు ధర అందే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. పామాయిల్ పంటకు ప్రభుత్వం విధించినట్టుగా కోకో గింజలు శుద్ధి,తయారీ సంస్థను స్థాపించాలని కోకో పంటకు మద్దతు ధర ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు చర్ల పుల్లారెడ్డి ఆంధ్ర ప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలమాటి విశ్వేశ్వరరావు పోలిన సత్యనారాయణ ఆకలపాటి అప్పారావు నీరుకొండ సుబ్బారావు గొల్లపూడి సుబ్బారావు పెల్లి శెట్టి సోమరాజు నల్లూరి శ్రీనివాసరావు గంగమని బుల్లి వెంకయ్య కొడవటి సత్య నారాయణ పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం మండలంలోని అన్ని గ్రామాల నుండి కోకో రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంఎల్ఏ కాకర్ల..









**అక్షర విజేత ఉదయగిరి.:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ 92 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజల ఆరోగ్యం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తుందో ఈ లబ్ధిదారులే నిదర్శనం అని మును ముందు నియోజకవర్గంలో విశృతంగా సేవలు అందిస్తాను అని చెప్పారు. త్వరలోనే నియోజకవర్గానికి పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలు మెండుగా వున్నాయి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన , బిజెపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిర్వాసితులు ఇక్కడ - రేషన్ అక్కడ








**కిలో బియ్యం కోసం కిలోమీటర్లు వెళ్లాల్సిన దుర్భర పరిస్థితి.**

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పాలిట శాపమైంది. ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు కేవలం కంటి తుడుపు చర్యలు గానే మిగిలాయి తప్పా శాశ్వత పరిష్కారాన్ని చూపలేకపోయాయి. సంస్కృతి సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, తమ జీవనశైలిని ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన త్యాగధనులు నేడు తమకు హక్కుగా రావలసిన వాటికోసం ప్రభుత్వం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పా తమ తలరాత మారడం లేదని ఆవేదన చెందుతున్నారు. నిత్యవసరాలలో ఒకటైన బియ్యం కోసం ప్రతినెల 400 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన దుస్థితి. తామేదో సంఘ విద్రోహ శక్తులు అయినట్లు, చట్ట వ్యతిరేక ఉద్యమకారులుగా భావించి ప్రతి నెల చెక్ పోస్టుల దగ్గర ఛీత్కారాలు, హేళనలతో సన్మానిస్తున్నారు. ఇలా చెబుతూ పోతే వారి కన్నీటి గాథలు గోదావరి పొడవు కంటే ఎక్కువ గానే ఉన్నాయి. ఇలా నిర్వాసిత గ్రామాలలో ఒకటైన పోచవరం గురించి ఆ గ్రామ సర్పంచ్ అందెల సీతారామరెడ్డి మరియు ఉప సర్పంచ్ వేట్ల ముత్యాల రెడ్డి వారి మాటల్లో...తూర్పుగోదావరి జిల్లా లోని వి ఆర్ పురం మండలం తుమ్మిలేరు పంచాయతీ పరిధిలో పోచవరం, కొండేపూడి, కొల్లూరు గ్రామాలు మా పంచాయతీ పరిధిలో ఉన్నాయి. సిరంగిరి పంచాయతీ లో చుక్కన పల్లి గ్రామాన్ని కూడా మా దగ్గర ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇవ్వడం జరిగింది. మాకు ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం లోని రామన్నగూడెం దగ్గర నిర్వాసిత కాలనీలు ఏర్పాటు చేయడం జరిగింది. 2022 మే నెలలో నిర్వాసిత కాలనీలకు సుమారు 155 కుటుంబాలు తరలిరావడం జరిగింది. అప్పటి నుండి ప్రతినెల 420 కిలోమీటర్లు ప్రయాణించి, వి ఆర్ పురం మండలానికి వెళ్లి బియ్యాన్ని తీసుకు వస్తున్నాం . ప్రతి నెల ఒక వాహనాన్ని అద్దెకు తీసుకొని, ఉదయం 6 గంటలకు బయలుదేరి బియ్యం తీసుకుని ఇంటికి వచ్చే సమయానికి రాత్రి 11 అవుతుందని, నెలలో ఒక రోజు అంతా బియ్యం తేవడానికే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో మూటకు ప్రతినెల 300 రూపాయలు చెల్లించవలసి వస్తుందని, బియ్యం కొనడం కంటే తీసుకురావడానికి ఎక్కువ ఖర్చు అవుతుందని వారు తెలిపారు. ఎన్నిసార్లు వి ఆర్ పురం మండల తహసిల్దార్ కు విజ్ఞప్తి చేసిన మిగిలిన గ్రామాలు అన్ని రామన్న గూడెం నిర్వాసి తుల కాలనీలకు వెళ్ళినప్పుడు మాత్రమే బియ్యం అక్కడ నుండి సరఫరా చేస్తామని అప్పటి వరకు ఇక్కడి నుంచే తీసుకు వెళ్ళాల ని సూచించారని అన్నారు. ప్రతి చెక్ పోస్ట్ దగ్గర సిబ్బంది మమ్మ ల్ని వేధింపులకు గురి చేస్తున్నారని, చేయి తడపనిదే చెక్ పోస్ట్ దాటనివ్వడం లేదని సర్పంచ్ మండిపడ్డారు. ఇప్పటికైనా అధి కారులు మరియు నాయకులు స్పందించి ప్రతి నెల పెన్షన్ ఇస్తున్నట్లుగానే రామన్నగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో బియ్యం మరియు రేషన్ డిపో ద్వారా అందించే వస్తువులు సరఫరా చేయా లని సీతారామరెడ్డి మరియు ముత్యాల రెడ్డి లు విజ్ఞప్తి చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు మరియు నాయకులు స్పందించి వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేరుస్తారో లేదో చూడాలి మరి.

## మంత్రాలయం మండలం వ్యాప్తంగా నీటి ఎద్దడిని పరిష్కరించేంతవరకు పోరాడుతాం సిపిఎం.. బి ఎస్ ఎస్ డిమాండ్



**అక్షర విజేత మంత్రాలయం :**మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామంలో ఎస్సీ కాలనీలో మూడో వార్డులో నీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి జయరాజు. మరియు బి ఎస్ ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర డిమాండ్ చేశారు. వీరు విలేకరుల సమస్య సమక్షంలో మాట్లాడుతూ దాదాపు 18 నెలల నుంచి ఇప్పటిదాకా నీళ్ళు లేక దాదాపుగా 30 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి కనపడతా ఉంది ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోన టువంటి పరిస్థితి ఉంది కావున తక్షణమే నీళ్లు రాకుండగా నిలిచినటువంటి పైపులను మరమ్మతులు చేసి తక్షణమే ఆ 30 కుటుంబాలకు నీళ్లు అందించాలని డిమాండ్ లేనిపక్షంలో ప్రజలందరినీ కూడా కట్టుకొని నీటి సమస్య కోసం పెద్ద ఎత్తున పోరాటాలుచేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీటి ఎద్దడి పరిష్కారం కోసం ఆలోచించి శాశ్వత పరిష్కారం చేయాలని వారు వివిధ రిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయం పంచాయతీ సెక్రటరీ. ప్రత్యూష కి వినతి పత్రం.ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి .ఎస్ .ఎస్. జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకలడోన. దేవిపుత్ర... సిపిఎం నాయకులు అనిలు ప్రాణేష్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులమని నకిలీలుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం



**అక్షరవిజేత,. ఏలూరు:-**పోలీసు అధికారుల పేరుతో లబ్ధిదారులను బెదిరింపులకు పాల్పడుతూ సొమ్ములు వసూలు చేస్తున్న 8 మంది బజాజ్ సంస్థ ఏజెన్సీ ప్రతినిధులను ఏలూరులోని శాంతి నగర్ 12 రోడ్లో గల బజాజ్ ఏజెన్సీ కార్యాలయంలో అరెస్ట్ చేసిన త్రీ టౌన్ పోలీసులు.గత కొంతకాలంగా ఏలూరు జిల్లాలో బజాజ్ సంస్థలో వస్తువులు కొనుగోలు చేసిన వినియోగదారు ల నుండి సొమ్ములు రికవరీ చేసే విషయంలో నకిలీ మొబైల్ సిమ్ లను వినియోగిస్తూ పోలీస్ అధికారులు,ఇతర అధికారుల పేర్లు చెప్పి బెదిరింపులకు పాల్పడుతూ వినియోగదా రుడు చెల్లిం చాల్సిన దానికంటే అధికంగా సొమ్ములు వసూలు చేసిన సాదిక్ మేనేజ్మెంట్ సర్వీస్ ఏజెన్సీ ప్రతి నిధులు. వీరి ఆగడాలపై విస్తు చెందిన దుగ్గిరాలకు చెందిన గోవింద అనే వ్యక్తి ఏలూరు త్రీ టౌన్ పోలీసులను ఆశ్రయించడంతో ఆలస్యంగా అసలు విషయం వెలుగుచూసిన వైనం.దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 8 లాప్టాప్ లు,8 కంప్యూటర్లు,19 మొబైల్ ఫోన్లు,ఒక రూటర్ బాక్స్,ఒక డిజిటల్ వీడియో తదితర వస్తువు లను స్వాధీనం చేసుకున్న వైనం.నిందితుల వివరాలను మంగళవారం ఏలూరు లోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్రీటౌన్ సీఐ కోటేశ్వరావు ఎస్సై రాంబాబు, ప్రసాద్లతో కలిసి వివరాలు వెల్లడించినట్లు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్. తెలిపారు

## శ్రీ.శ్రీ.శ్రీ బోడ కొండమ్మ , గంగాలమ్మ , ఎర్ర కొండమ్మ అమ్మవార్లని దర్శించుకున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు



**అక్షరవిజేత:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ గ్రామంలో వెలసిన శ్రీశ్రీ.శ్రీ బోడ కొండమ్మ, గంగాలమ్మ ,ఎర్ర కొండ మ్మ అమ్మ వార్ల జాతర మహోత్సవాలు సందర్భం గా గ్రామస్తులు ఆహ్వానం మేరకు పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు పాల్గొన్నారు , గ్రామ పెద్దలు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికి గ్రామంలో కొలువు తీరిన అమ్మవార్లను ప్రత్యేక పూజలో పాల్గొని దర్శించుకున్నారు, ఈ ఉత్సవాలకు ఎమ్మె ల్యే దేవుని భక్తితో గ్రామస్తులకు నగదు విరాళంగా అందజేశారు,సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన చుట్టాలు బంధువులు మరియు భక్తులతో అందరికీ శాసన సభ్యులు ఆప్యాయంగా పల కరించి యువకులతో క్రీడలు ఆడుతూ అందరితో సరదాగా ఉత్సవాలను ఆకట్టుకున్నా రు,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగేని వెంగళరావు,స్థానిక సర్పంచ్ పేట్ల .రాజబాబు, మాజీ ఎంపీటీసీ లోచలి భవాని, కిముడు లక్ష్మణరావు, కిముడు.చిన్న లక్ష్మణరావు, సాగేని సింహాచలం,లకే. గణపతి రావు,ల కే .కళ్యాణం,లకే.అశోక్ కుమార్ కిముడు రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉగాది వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :**మన సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీకలు పండుగ లని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఈనెల 30న భీమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవిజ్ఞానవేదిక జరిగే ఉగాది పురస్కార వేడుకల బ్రోచర్ ను మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు భవితరాలకు తెలియజేస్తూ గత 40 ఏళ్లుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఉగాది వేడుకల కమిటీ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలలో విశేష సేవలందిస్తున్న వారికి ఉగాది పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. కమిటీ సభ్యులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, పళ్ళ ఏసుబాబు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, వడ్డీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కళతూరు రోడ్డుకు మహర్దశ...ఇక రైట్ రైట్...!!

### గోపీనాథ్ రెడ్డి చొరవతో వైభవంగా రోడ్డు నిర్మాణం పూర్తి ..!! పార్టీలకు అతీతంగా గోపిరెడ్డి కి ప్రశంసలు వెల్లువ!!





**అక్షర విజేత కేవీబీ పురం :**కె వి బి పురం మండలంలోని కలతూరు రోడ్డు నిర్మాణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిరుపతి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి చొరవతో పూర్తయింది. ఎన్నో సంవత్సరాలుగా అధ్వానంగా ఉన్న రోడ్డును కనపర్తి గోపీనాథ్ రెడ్డి ప్రభుత్వంతో నిధులు మంజూరు చేయించి ఎమ్మెల్యే ఆదిమూలం చే రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ప్రారంభించి పూర్తి చేశారు.1, 360 మీటర్ల రోడ్డు నిర్మాణ పనిని ( సిమెంట్ రోడ్డు, తారు రోడ్డు) ప్రారంభించి పూర్తి చేయడంతో కలతూరు ఎస్ ఎల్ పురం వేమలపూడి ఆధవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కొన్ని దుష్టశక్తులు ప్రయత్నించినప్పటికీ కనపర్తి గోపీనాథ్ రెడ్డి రాజకీయంగా తనకున్న పలుకుబడితో 75 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనిని పూర్తి చేసి పంచాయతీ ప్రజల చే మన్ననలు పొందుకుంటున్నారు. పంచాయతీ రాజ్ పిఐయు పరిధిలో జరిగిన ఈ రోడ్డు నిర్మాణ పనిని ఈ ఈ రామ్మోహన్రావు డిఇ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా జరగడంతో గోపీనాథ్ రెడ్డిని సైతం వారు అభినందించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు వారి కోరిక మేరకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.

# సమస్యలపై కదం తొక్కిన ఎర్రా.... దండు





### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకురు సర్పంచ్ కిల్లో మోస్య అధ్యక్షతన భారీగా ర్యాలీ .. ముఖ్య అతిధిగా అనంతగిరి జడ్పిటిసి కామ్రేడ్ దీసారి గంగరాజు..

**అక్షర విజేత అనంతగిరి:**
మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో విన్నతుల వెలువ...
1)డోలీ మోతల ఆవాస ప్రాంతాలలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.
2)మంజూరైన రోడ్డు నిర్మాణాలకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు మంజూరు చేయాలి.
3)ఫారెస్ట్ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.
4)నీటికొరతతో ఉన్న అని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి.
5)బొర్రా గేటువలస నుంచి వయ్యా కోనాపురం, కిత్తలంగి, కరాయిగుడ మీదుగా తోటవలస జంక్షన్ వరకు 13 కి. మీ. రోడ్డు మరమ్మత్తు చెయ్యాలి.
6)అర్హులందరికీ గృహాలు మంజూరు చేసి,ఒక్కొక్క లబ్ది దారులకు ఇల్లు కట్టు కొనుటకు 10 లక్షల రూపాయలు చెల్లించాలని మండల అధికారులు ఎంపిడిఓ ఎ.వి.వి.కుమార్,తహశీల్దార్ వి మాణిక్యం,రేంజర్ అధికారి ఆర్ రాజాబాబు లకు విన్నతి పత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలంలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్లు మంజూరు చేయాలని,మంజూరైన రోడ్డు నిర్మాణాలకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అనుమతులు మంజూరు చేయాలని పినకోట పంచాయితీ తట్టబుడి సిందులపాడు,పెద్ద బురుగ సొలొబోంగు,వలసలగరు,చింతపాక వరకు 16 కోట్లు 67 లక్షలు మంజూరైన రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని,బలగరువు వయ్యా గుమ్మంతి,కరకవలస,రాచకీలం 8కోట్లాతో మంజూరైన ప్రారంభా నికి నోచుకోలేదు.గుమ్మ పంచాయితీ కళ్యాణ్ గుమ్మి,కడరేవు కర్రిగోడ రోడ్లకు ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని మండల పరిధిలోని గిరిజనులు అందరికీ ఫారెస్ట్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతగిరి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రేంజర్ స్పందిస్తూ నా పరిధిలో గల రోడ్డు అనుమతులు,ఫారెస్ట్ పట్టాలు సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు.కొండిభ పంచాయితీ నడిమివలస,డుంబ్రివలస పివీటిజి గ్రామాల్లో మంచినీటి సమస్య , రోడ్డు సమస్యలు పరిష్కారం చేయాలని ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులకు డిమాండ్ చేశారు.మండలంలో మంజూరైన బీటీ రోడ్లు ప్రారంభించాల ని,అర్హులందరికీ గృహాలు మంజూరు చేయాలని,ఒక్కొక్క లబ్దిదా రులకు ఇల్లు కట్టుకొనుటకు 10,0000 లక్షలు చెల్లించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమెల రూతు,వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, సిపిఎం పార్టీ మండల నాయకులు గెమ్మెల దేవన్న,ఎన్ చిన్నగంగులు, మహిళా సంఘం నాయకురాలు దీసరి దేముడమ్మ,జన్ని దేవి,సిపిఎం నాయకులు జన్ని భీమన్న దొర,గెమ్మెల భీమరాజు,సాగర రాజు,పాంగి పొయు,రాప రాజారావు,నందుల రాజారావు,పాడి లక్ష్మణరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యురాలు బోడపాటి కాంతం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం....






**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు సెంటర్లో రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యురాలు శ్రీకాంత్ స్పీచ్ థెరపీ ఇన్స్టిట్యూట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి బోడపాటి కాంతం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు, అనేక మంది యువకు లకు అవగాహన కల్పించి మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించా లని,ఓవర్ లోడ్తో వాహనాలు నడపరాదని సూచించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వరాదని వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే డ్రైవింగ్ చేసే వారి మీద ఆధారపడే తల్లిదండ్రులు భార్యాబిడ్డలు ఉంటారని వారి కోసం కూడా జాగ్రత్తగా వాహనాలు నడపాలని తెలియ జేశారు. వాహనదారు లు తమ వాహనం యొక్క రికార్డులు ఇన్సూరెన్సు డ్రైవింగ్ లైసెన్స్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, వాహనాలు నడిపేట ప్పుడు మత్తు పానీయాలు సేవించ రాదని, సెల్ ఫోన్లు మాట్లాడు తూ వాహనా లు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు జల్లు శ్రీనివాస్, కాపారపు దేవుళ్ళు, నాగ శ్రీవల్లి, ట్రీట్ సంస్థ డైరెక్టర్ అచ్చారావు, మణికంఠ, భవాని, సత్య, టైలరింగ్ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మిని స్టేట్ బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఏప్రియల్ 4న భీమవరం లో జరిగే మిని స్టేట్ బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. జిల్లా బాడీ బిల్డింగ్ జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజర్ వలవల ఫణి మాట్లాడుతూ ఏప్రియల్ 4న భీమవరం టౌన్ హాల్లో 55, 60,65,70,75,80,85 కేజిల కేటగిరిలో పోటీలు జరుగుతాయని, ఛాంపియన్ అఫ్ ఛాంపియన్ కు రూ 25 వేలు ప్రైజ్ అందిస్తామని, అన్ని కేటగిరిలోని మొదటి మూడుస్థానంలోని విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ వైస్ ప్రెసిడెంట్ పత్తి సురేష్, జిల్లా ప్రెసిడెంట్ కఠారి రవిశంకర్, సెక్రటరీ షేక్ ఖాసీం, ట్రెజరర్ ఎం వాసు, పెంటకోటి శ్రీను, ఎస్కె హస్సి, వై ఉపేంద్ర, ఏసు ప్రకాష్, టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ళ నాగేశ్వరావు, పొత్తూరి బాపిరాజు, టౌన్ హల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్రరావు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 25 మంది పురోహితులకు 25 కేజీల చొప్పున బియ్యం అందజేత...



**అక్షరవిజేత,భీమవరం :**మానవసేవయే మాధవసేవ అని,తోటివారికి సహాయం చేయడం భగవత్ సేవతో సమానమని ప్రముఖ సినీ దర్శకులు కృష్ణవంశీ (శ్రీ ఆంజనేయం ఫేమ్ ) అన్నారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి మందిరంలో అల్లం రమేష్, వాణి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా 25 దేవాలయాల పురోహితు లకు 25 కేజీల చొప్పున 25 బస్తాల బియ్యం (625 కేజీలు) ను కృష్ణవంశీ చేతుల మీదుగా అందించారు. అయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని,సమాజసేవ చేయడం నైతిక బాధ్యత అని అన్నారు. మందిర అధ్యక్షులు కంతేటి వెంకట రాజు మాట్లాడుతూ పట్టణానికి చెందిన అల్లం రమేష్ దంపతుల సహకారంతో 25మంది పురో హితులకు 25 కేజీల చొప్పున 25 బియ్యం బస్తాలను,నిత్యావసర సరుకులను అందించామని అన్నారు.కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి,కుక్కల బాల, సరిపిడకల రామారావు, జనపాటి మధుసూదన్ రావు,శ్రీనివాసాచార్యులు,కడలి వెంకటేశ్వరరావు,కడలిఫణి,మహిళలు పాల్గొన్నారు.

# మోడీ ముందు ఎంపీలతో పరేడ్ అంటున్న స్టాలిన్



**తమిళనాడు:** తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ పట్టు వదలని విక్రమార్కుడి గా కనిపిస్తున్నారు. ఆయన డీలిమిటేషన్ వ్యవహారంలో ఎక్కడా తగ్గడం లేదు. గత కొంతకాలంగా ఆయన ఇదే ఇష్యూ మీద సీరియస్ గానే పోరాటం చేస్తూ వస్తున్నారుతాజాగా దక్షిణాదికి చెందిన సీఎంలు కీలక రాజకీయ పార్టీల నేతలతో ఆయన అతి ముఖ్య సమావేశం పెట్టి సౌత్ వార్ కి తెర తీశారు. డీలిమిటేషన్ వ్యవహారంలో సౌత్ అంతా ఒక్కటే అని కేంద్రానికి నిరూపించారు. ఇపుడు చూస్తే ఆయన మరో వ్యూహాన్ని రూపొందిస్తున్నారు.అదేంటి అంటే డీలిమిటేషన్ వల్ల తమిళనాడుకు దక్షిణాదికి ఎంత నష్టమో నేరుగా ప్రధాని నరేంద్రమోడీకే వివరించబోతున్నారు. అందుకోసం ఆయన తమిళనాడుకు చెందిన 39 మంది ఎంపీలతో ప్రధానిని కలవబోతున్నారు. ఈ విషయం స్వయంగా స్టాలిన్ మీడియాకు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీతో తొందరలోనే తామంతా కలవబోతున్నామని అన్నారు. ఇటీవల ముగిసిన అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి అందచేస్తామని చెప్పారు. తమ బాధలను ప్రధానికి చెబుతామని అన్నారు.డీలిమిటేషన్ తో తమకు తీరని నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అందువల్ల తమ పోరాటం ఎక్కడా ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరులో తామే కచ్చితంగా విజయం సాధిస్తామని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే స్టాలిన్ తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలతో ప్రధానిని కలవాలనుకోవడం రాజకీయంగా అతి పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది.ఒక దక్షిణాది రాష్ట్రం నుంచి డీలిమిటేషన్ ఇష్యూ మీద ఇంత పెద్ద ఎత్తున ఎంపీలు కలిస్తే అది జాతీయ స్థాయిలోనూ చర్చగా మారుతుంది. అంతే కాదు కేంద్రం ఆలోచనలోనూ మార్పు రావచ్చు అని అంటున్నారు. బీజేపీకి ఈ రోజున దక్షిణాది మీద ఫోకస్ ఉంది. ఈ కీలక సమయంలో అనుకూల వాతావరణాన్ని పాడుచేసుకోదని అంటున్నారు.దాంతోనే స్టాలిన్ కూడా ప్రధానిని కలసి సమస్యలు చెబితే అంతా సానుకూలం అవుతుందని ధీమాగా ఉన్నారు. అయితే అంతా బాగానే ఉన్నా స్టాలిన్ 39 మంది ఎంపీలతో వస్తాను అంటే ప్రధాని ఆఫీసు అపాయింట్మెంట్ ఇస్తుందా అన్నది.

# నవోదయ ఫలితాలలో మెరిసిన ఏవీఎం విద్యార్థులు



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో నవోదయ పరీక్ష నిర్వహించి అందులో ఎంపికైన అభ్యర్థులకు ఇంగ్లీష్ మీడియం సీబీఎస్సీ సిలబస్,ఉచిత హాస్టల్ సదుపాయం కల్పించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను చదివిస్తుంది. 2025 సంవత్సరాని కి గాను కాకినాడ జిల్లా,కోటనందూరు మండలం లో ఉన్న స్థానిక ఏవీఎం కోచింగ్ సెంటర్ నుండి నవోదయ ప్రవేశ పరీక్ష కు 42 మంది హాజరు కాగా అందులో 6గురుకీ సీట్లు సాధించా రు. అందులో 2 సీట్లు తెలుగు మీడియం, 4 సీట్లు ఇంగ్లీష్ మీడి యం లో సాధించడం జరిగింది.కోటనందూరు మండలంలో కేఏ మల్లవరం గ్రామానికి చెందిన రావాడ చేతన్, కొత్త కొట్టాం గ్రామానికి చెందిన అడిగర్ల వత్సా, జగన్నాధపురం గ్రామానికి చెందిన గాడి జీత్యశ్రీ, బొద్దవరం గ్రామానికి చెందిన పోలమర శెట్టి సందీప్, అల్లిపూడి గ్రామానికి చెందిన లాలం తారీష్, సుభద్రయం పేట గ్రామానికి చెందిన మల్ల మోక్షిత్‌లు నవోదయ లో సీట్లు సాధించారు. విద్యార్థులు నవోదయ సీట్లు సాధించిన పట్ల ఆయా గ్రామాల లో ఉండే గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధు లు, మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏవీఎం సంస్థ డైరెక్టర్ అల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను స్టేట్ అత్యుత్తమ ర్యాంకులతో ఉన్నత స్థాయిలో స్థిర పడాలనే ఉద్దేశంతో అత్యుత్తమ శిక్షణను ఇస్తున్నామనీ తెలియ జేస్తూ నవోదయసీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు.




# పల్నాటి యుద్ధం: లావు వర్సెస్ విడదల



**చిలకలూరిపేట:**పల్నాటి పౌరుషం.. గురించి అందరికీ తెలిసిందే. ఆ గడ్డ నీరే అలాంటిదని అంటారు. గతంలో బ్రహ్మనాయుడు, నాగమ్మల మధ్య ఈ పౌరుషమే రాజకీయంగా మారి.. పల్నాటి యుద్ధానికి దారి తీసింది. ఇప్పుడు కూడా అదే తరహా యుద్ధానికి తెరదీసినట్టు తెలుస్తోంది. ప్రస్తుత నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి, చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే విడదల రజనీ వ్యవహారం కూడా రాజకీయంగా అనేక మలుపులు తిరుగుతోంది. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు సంధించుకుంటున్నారు. ఇది ఎంత దూరం వెళ్తుందనేది చూడాలి.పల్నాడులో స్టోన్ క్రషర్ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. వైసీపీ హయాంలో బాలాజీ స్టోన్ క్రషర్ సంస్థ యజమానిని బెదిరించి అతని నుంచి రూ.2 కోట్లనుఅప్పటి మంత్రిగా ఉన్న విడుదల రజనీ తీసుకున్నారన్నది ప్రధాన అభియోగం. దీనికి అప్పటి పోలీసు ఉన్నతాధికారిగా వ్యవహరించిన ఐపీఎస్ జాషువా సహకరించారని.. బెదిరించి సొమ్ములు వసూలు చేశారన్న వాదన కూడా ఉంది. ఇక, రజనీ మరుదులు ఈ వ్యవహారంలో కీలక రోల్ పోషించారన్నది పోలీసుల వాదన. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎక్కడ నుంచి ఎక్కడి దాకాఅయితే.. ఇదంతా ఎంపీ లావు చేయిస్తున్న దాడేనని.. తానేమీ ఎరుగనని మాజీమంత్రి విడదల అంటున్నారు. తనపై ఉన్న రాజకీయ కక్షల కారణంగానే ఇప్పుడు వేధింపులకు గురి చేస్తున్నట్టు చెబుతున్నారు. తాను ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం పనిచేస్తున్నట్టు వెల్లడించారు. తనను రాజకీయంగా తొక్కేసేందుకు ఎంపీ ఆడుతున్న నాటకమని ఆమె చెబుతున్నారు. అయితే.. దీనికి ప్రతిగా ఎంపీ లావు కూడా స్పందిస్తూ.. తనకు ఈ కేసుకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బాలాజీ క్రషర్స్ యజమానితో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అంతేకాదు.. విడదల రజనీనే తన వద్దకు రాయబారం పంపించారని చెప్పారు. ఈ కేసులో విడదల రజనీ ముద్దాయేనని వ్యాఖ్యానించారు.ఎప్పటి పగ..!ఇక, ఈ కేసు విషయాన్ని పక్కన పెడితే.. అటు లావు-ఇటు విడదలమధ్య గత ఐదేళ్ల శత్రుత్వం ఉందన్నది వాస్తవం. లావు ఎంపీగా ఉన్న సమయంలో తన నియోజకవర్గంలో వేలు పెడుతున్నారని అప్పట్లోనే రజనీ రాజకీయం చేశారు. అంతేకాదు.. లావును ముందుకు సాగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నం కూడా చేశారు. ఇక, లావు అనుచరులపై పలు సందర్భాల్లో దాడులు కూడా జరిగాయన్నది వాస్తవం. తన నియోజకవర్గంలో ఏ పనులు చేయాలన్నా.. తన అనుమతి తప్పని సరి అని అప్పట్లో రజనీ ఆంక్షలు విధించడం కూడా గమనార్హం. ఈ పరిణామాలతో లావు అప్పట్లో రాజకీయంగా నలిగిపోయారన్నది కూడా నిజం.

# ఐటీ ఉద్యోగుల కోసం అసెంబ్లీలో పోరాడుతున్న ఏకైక ఎమ్మెల్యే

**హైదరాబాద్ :**అసెంబ్లీ అంటే తిట్టుకోవడం.. కొట్టుకోవడం.. విమర్శలు, ప్రతివిమర్శలేనా..? అధికార, ప్రతిపక్షాలు వ్యక్తిగత దూషణలకు కూడా దిగుతున్న రోజులివీ.. ప్రజా సమస్యలకు వేదిక కావాల్సిన అసెంబ్లీలు ఇప్పుడు పార్టీల మధ్య వైరాలకు కేంద్రబిందువు అవుతున్నాయి. ప్రజా సమస్యలు ఎప్పుడో పక్కకు పోయాయి. ఇక ఉద్యోగులు, ఇతర వర్గాల వారి సమస్యలకు దిక్కే లేకుండా పోయింది. కానీ ఒక్కరున్నారు.. అంతమందిలో ఒక ఎమ్మెల్యే మాత్రం ఐటీ ఉద్యోగుల గురించి ఆలోచించారు. వారి బాధను అర్థం చేసుకున్నాడు. నిండు అసెంబ్లీలో నిలదీశారు. దీంతో ఐటీ ఉద్యోగుల కోసం నిలబడ్డ ఆ ఎమ్మెల్యేపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే? ఏంటా కథ తెలుసుకుందాం.



ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రమణ్యన్ , మాజీ నీతి ఆయోగ్ సీఈఓ అమితాబ్ కాంత్ వంటి ప్రముఖులు ఎక్కువ పని గంటల కోసం వాదిస్తుండటంతో, భారతీయ ఐటీ ఉద్యోగులు మరింత సవాలుతో కూడిన పని-జీవితం మధ్య సంఘర్షణను ఎదుర్కొంటున్నారు. కొన్ని టెక్ కంపెనీలు ఇప్పటికే వారానికి 45-50 గంటలు పనిచేసేలా ఉద్యోగులను ఒత్తిడి చేస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.ఈ నేపథ్యంలో కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ అసెంబ్లీలో హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగుల దుస్థితిపై గళం విప్పారు. తెలంగాణలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఎంత మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారో, వారికి కార్మిక చట్టాలు వర్తిస్తాయో లేదో ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు రోజుకు 10 గంటల పని తప్పనిసరి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వారికి పదవీ విరమణ వయస్సు ఉందా . చట్ట ప్రకారం ఏదైనా పదవీ విరమణ ప్రయోజనాలు లేదా ఇతర సౌకర్యాలు ఉన్నాయా అని కూనంనేని నిలదీశారు. ఐటీ దిగ్గజాలు తమ అమాయక ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. కంపెనీలు వారి యవ్వనం, శక్తి , తెలివితేటలను దోచుకుంటున్నాయి. లక్షల కోట్లు సంపాదిస్తున్నాయి, కానీ ఉద్యోగులకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు.దీని ఫలితంగా ఈ ఉద్యోగులు 50 ఏళ్లకే కీళ్ల , నడుము నొప్పితో వృద్ధులవుతున్నారని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. వారు తమ తల్లిదండ్రులతో సమయం గడపలేకపోతున్నారని, భార్యాభర్తలు బయటకు వెళ్లి సినిమా చూడలేరని లేదా తమ పిల్లలతో ఆడుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా నిండు అసెంబ్లీలో ఏవేవో పక్కదారి పట్టించే టాపిక్ లపై చర్చ జరుగుతున్న వేళ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని ఐటీ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వారి పాలిట ఆదర్శప్రాయుడు అయిపోయాడు. ఐటీ ఉద్యోగులపై గళమెత్తిన ఏకైక ఎమ్మెల్యే కూనంనేని అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## టన్నెల్ ప్రమాదం... మరో మృతదేహం ఆనవాళ్ళు



**కర్నూలు :**నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలోని ఎస్ఎల్బీసీ టెన్నెల్లో ఫిబ్రవరి 22న జరిగిన 14 కిలోమీటర్ వద్ద చోటుచేసుకున్న ప్రమాద ఘటనలో ఎనిమిది మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ లో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ సహాయక చర్యలలో మంచి పురోగతి కనిపిస్తుంది. సహాయక చర్యల్లో 32వ రోజున మరో మృతదేహం లభించింది.నిరంతరాయంగా పని చేస్తున్న రెస్క్యూ బృందాలుమినీ హిటాచితో మట్టి ఇతర శఖలాలు తొలగిస్తున్న క్రమంలో కన్వేయర్ బెల్ట్‌కు సుమారు 50 మీటర్ల దూరంలో మృతదేహం కనిపించినట్లు తెలుస్తుంది. 32వ రోజున టన్నెల్ లో మరో మృతదేహాన్ని గుర్తించారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో గల్లంతైన ఎనిమిది మందిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి హైడ్రా బృందాలు వీరి మృతదేహాలను వెలికి తీయడానికి నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.ఇక తాజాగా మరొక మృతదేహం ఆనవాళ్లను గుర్తించారు. ఒక కాలు కనిపించడం, దుర్వాసన రావడంతో అక్కడ తవ్వకాలు చేపట్టిన వారు ఈరోజు మధ్యాహ్నం మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చే అవకాశం ఉంది. టన్నెల్ పైకప్పు కూలి పడిన ఘటనలో 8 మంది సజీవంగా సమాధి అయిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ ఘటనలో రెండు మృతదేహాలను గుర్తించగా మరో ఆరుగురు మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతోంది.టన్నెల్ లోపల డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంటన్నెల్ లోపల డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం సహాయక చర్యలలో 700 మంది నిర్విరామంగా పనిచేస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్రస్తుతం లభించిన మృతదేహం ఎవరిది అనేది నిర్ధారించవలసి ఉంది. అనుమానిత ప్రాంతాలైన డి1, డి2 కాకుండా మరోచోట తవ్వకాలు జరుపుతుండగా

ఈ మృతదేహం ఆనవాళ్లు లభించినట్టు సమాచారం.ఆ మృతదేహాన్ని రెస్క్యూ బృందాలు వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మొత్తంగా గడచిన 32 రోజులుగా జరుగుతున్న సహాయక చర్యల్లో సుమారు 700 మంది ఆపరేషన్ నిర్వహిస్తూ వారికోసం కొనసాగిస్తున్న అన్వేషణ ఇప్పటివరకు రెండు మృతదేహాలు లభ్యంకాగా మరో ఆరుగురి కోసం సొరంగంలో తవ్వకాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ విషయంపై ఆ మృతదేహం ఎవరిది అనేది గుర్తించి అధికారులు నిర్ధారిస్తూ ప్రకటన చేయాల్సి ఉంది.

## తిరుమలలో తొలి రోజే కౌంటర్లన్నీ ఫుల్..

**తిరుమల:**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం నాడు 84,198 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,665 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.94 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు అందజేసే సిఫారసు లేఖలపై శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలను కల్పించే విధానం సోమవారం నుంచి అమలులోకి వచ్చింది. తొలి రోజే 550 నుంచి 600 మంది భక్తులు వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. సేవల్లో పాల్గొన్నారు.సాధారణంగా శ్రీవారి దర్శనానికి ఒక్క రోజు ముందు ఇలాంటి సిఫారసు లేఖలను టీటీడీ అధికారులు స్వీకరిస్తుంటారనే విషయం తెలిసిందే. అదే విధంగా సోమవారం నాటి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలపై శ్రీవారి దర్శన భాగ్యాన్నికల్పించడానికి ఆదివారం నాడే వాటిని తీసుకునే ప్రక్రియ చేపట్టారు.తొలి రోజే భారీ సంఖ్యలో సిఫారసు లేఖలు అందాయి. వీరిలో తెలంగాణ దేవాదాయ శాఖ, రెవెన్యూ, హోమ్ మంత్రిత్వ శాఖల నుంచి అందిన సిఫారసు లేఖలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే- హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్ నగర్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధుల నుంచి పెద్ద సంఖ్యలో వీఐపీ బ్రేక్ దర్శనాల లేఖలు అందినట్లు చెబుతున్నారు.ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈ నెల 30వ తేదీన శ్రీవిశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని చేపట్టారు టీటీడీ పాలక మండలి సభ్యులు, అర్చకులు. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.ఫలితంగా- నేటి వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం సోమవారం నాడు టీటీడీ అధికారులు ఎలాంటి సిఫారసు లేఖలను స్వీకరించ లేదు. అలాగే ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనం కోసం ఆదివారం ఏపీకి చెందిన ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫారసు లేఖలు ఇకపై శనివారం నాడే వాటిని తమకు అందజేయాల్సి ఉంటుందని టీటీడీ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే.



## కూటమికి వైసీపీ మరో షాక్
### వైజాగ్ లోనూ కడప ఫార్ములా




**విశాఖపట్నం :**ఏపీలో కూటమి ప్రభుత్వం 9 నెలల పాలన పూర్తి చేసుకుంటోంది. అదే సమయంలో విపక్ష వైసీపీపై పూర్తి ఆధిపత్యం చెలాయించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థల్లో ఫిరాయింపుల్ని తీవ్ర స్థాయిలో ప్రోత్సహించడం ద్వారా వైసీపీ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే గతంలో వైసీపీ ప్రభుత్వం తెచ్చిన చట్టం కారణంగా నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానాలు పెట్టే అవకాశం లేకపోవడంతో సైలెంట్ గా ఉన్న కూటమి.. ఇప్పుడు ఆ గడువు పూర్తి కావస్తుండటంతో వరుసగా నోటీసులు ఇస్తోంది.ఈ నేపథ్యంలో కడప జడ్పీ పీఠాన్ని కాపాడుకునేందుకు వైసీపీ తాజాగా అక్కడి జడ్పీటీసీల్ని బెంగళూరు, హైదరాబాద్ కు తరలించినట్లు వార్తలొచ్చాయి. ఇదే క్రమంలో ఇప్పుడు గ్రేటర్ విశాఖపట్నం మేయర్ సీటును కాపాడుకునేందుకు అక్కడి కార్పోరేటర్లను ప్రలోభాలకు దూరంగా బెంగళూరుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ కార్పోరేషన్లో పూర్తి మెజార్టీతో ఉన్న వైసీపీపై ఆధిపత్యం కోసం కార్పోరేటర్లను తమవైపు తిప్పుకుంటున్న కూటమి పార్టీలకు దీంతో షాక్ తగిలినట్లయింది.2021లో జరిగిన ఎన్నికల్లో గ్రేటర్ విశాఖ కార్పోరేషన్లో 98 కార్పోరేటర్లకు గానూ వైసీపీ 59 సీట్లను కైవసం చేసుకుంది. దీంతో గొలగాని హరి వెంకట కుమారిని మేయర్ పీఠంపై కూర్చోబెట్టారు. అయితే ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం స్థానంలో కూటమి రావడంతో కార్పోరేటర్ల ఫిరాయింపులు మొదలయ్యాయి. కూటమి పార్టీల ప్రలోభాలతో వైసీపీ కార్పోరేటర్లు గీట దాటడం ప్రారంభించారు. తాజాగా ఆరుగురు కార్పోరేటర్లు ఇలా వైసీపీని కాదని టీడీపీ, జనసేనలో చేరిపోయారు. మరో ఆరుగురు గీట దాటితే మేయర్ పీఠం కూటమి కైవసం చేసుకోవడం ఖాయంగా మారింది. దీంతో అవిశ్వాసం కోరుతూ కలెక్టర్ కు నోటీసిచ్చారు.ఈ నేపథ్యంలో తమ కార్పోరేటర్లను కాపాడుకునేందుకు కడప జడ్పీ తరహాలోనే బెంగళూరు క్యాంప్ కు వైసీపీ తరలించినట్లు తెలుస్తోంది. తద్వారా వారిని కూటమి పార్టీలు ప్రలోభాలకు గురి చేయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే మెజార్టీకి దగ్గరగా కార్పోరేటర్లు కూటమి పార్టీల్లోకి ఫిరాయించడంతో లెక్కలు క్షణక్షణానికి మారుతున్నాయి. తమకు పూర్తి మెజార్టీ వచ్చేసిందని అనుమతిచ్చే అవకాశముంది.